



# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం జనవరి 23 , 2024 | 10 పేజీలు


## ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి...జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కరానికి అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్.డి.ఓ.లు వి.రాములు, హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రిలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో మన జిల్లాకు వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వెంటనే జవాబు ఇచ్చి అర్జీదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను వచ్చే ప్రజావాణి కార్యక్రమంలోగా పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. తరువాయి..8లో



## ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.కలెక్టర్

**ఆదిలాబాద్ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్**



ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. భూసంబంధ, ఆసరా, రెండు పడక గదుల ఇండ్లు, తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కరానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. శాఖల వారిగా వచ్చిన ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షిస్తూ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్జీదారులకు వ్రాతపూర్వకంగా సమాధానం అందించాలని సూచించారు. అనంతరం జిల్లా షెడ్యూల్డు కులాల ప్రత్యేక అభివృద్ధి నిధుల అమలు పై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలు ప్రతి సంవత్సరం 16 శాతం ఎస్సీల సంక్షేమానికి నిధులు వినియోగించాలని సూచించారు. మంగళవారం జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు ఆయా శాఖల సంక్షిప్త నివేదికలతో ఉట్నూర్ కేబి కాంప్లెక్ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, ఎస్సీ సంక్షేమ అధికారిణి సునీత కుమారి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నమ్మించి మోసం చేస్తున్నారు

### ● కొత్త మార్గాల్లో సైబర్ నేరాలు

**ఆదిలాబాద్ జనవరి 21 సూర్య మేజర్ న్యూస్**



సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పిస్తున్నా కొందరు మోసగాళ్ల మాయమాటలను నమ్మి మోసపోతూనే ఉన్నారు. అత్యాశకు పోయి కొందరు విద్యావంతులు సైతం వారి మోసాలబారిన పడి ఆర్థికంగా నష్టపోతూనే ఉన్నారు. తాము పంపించిన లింక్లు, ప్రకటనలకు లైక్ లు కొడితే డబ్బులు జమ అవుతాయని, ఇంటి వద్దనే కూర్చొని నెలకు రూ. లక్షల్లో సంపాదించవచ్చని వాట్సాప్లలో సందేశాలు పంపుతూ అమాయకులను మోసగిస్తున్న సంఘటనలు కొన్నయితే.. మనం ఆర్డర్ చేయకున్నా మీరు పార్సిల్ వచ్చిందని చెప్పి మోసగిస్తూనే ఉన్నారు. ఆ పార్సిల్ను తీసుకోకుండా వెనక్కి పంపితే ఆర్డర్ క్యాన్సిల్ ఓటీపీ చెప్పాలంటారు. ఒక వేళ ఓటీపీ చెబితే ఖాతాలోని డబ్బులు మాయం కావటం ఖాయం. జిల్లాలో గతేడాది 23, ఈ ఏడాది 150 పైగా సైబర్ మోసాలు పోలీసులు నమోదు చేశారు. ఇలా మోసపోయి పరువు పోతుందన్న భయంతో పోలీసులకు సమాచారం ఇవ్వని వారు మరెందరో ఉంటారు. ఇలా జిల్లాలో పలువురు మోసపోయిన సంఘటనలు ఉన్నాయి. ఫేస్ బుక్ ఖాతాలను హ్యాక్ చేసి అత్యవస రంగా డబ్బులు చేబదులు కావాలని, ఒక ట్రెండు రోజుల్లో తిరిగి చెల్లిస్తామంటూ ఖాతా దారుల స్నేహితులకు సందేశాలు పంపుతూ మోసాలకు తెగబడుతున్నారు. విద్యుత్తు, తదితర చెల్లింపులు ఇంటి వద్ద నుంచే చేయటా నికి ఉపయుక్తంగా ఉంటాయని కొన్ని లింకులు పంపిస్తున్నారు. వాటిని డౌన్లోడ్ చేసుకుంటే ఒకదాని వెనుక మరో లింకు పంపిస్తూ మాయమాటలతో గారడీ చేస్తూ నమ్మిస్తున్నారు. వారు తెరుకునేలోపే ఖాతాల నుంచి డబ్బులను మాయం చేస్తున్నారు. తమ ఖాతా నుంచి డబ్బులు డ్రా అయ్యాయని సందేశం వచ్చాక గాని బాధితులు తేరుకోలేకపోతున్నారు. మోసపోయినట్లు గ్రహించేలోపే ఖాతాల్లో ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు.

### నగదు జమచేస్తే.. రెట్టింపు లాభమంటూ..

తమ వద్ద నగదు జమ చేస్తే నిమిషాల వ్యవదిలో రెండింతల లాభమంటూ అమాయకులకు సందేశాలు పంపుతూ మోసగిస్తున్నారు. వారి మాటలు నమ్మి కొందరు డబ్బులు జమ చేస్తూ మోసపోతున్నారు. బోథ్ కు చెందిన యువకుడొకరు ఇలానే స్పందించి రూ.50 వేలు, రూ.30 వేలు రెండు సార్లు అతను చెప్పిన ఖాతాకు జమ చేశాడు. ఎంతకీ డబ్బులు తిరిగి రాకపోవటంతో సైబర్ నేరగాడి నెంబరుకు ఫోన్ చేసి మాట్లాడితే పార్మాలిటీస్ పూర్తి చేయటానికి మరో రూ. 30 వేలు జమ చేస్తే రూ. రెండు లక్షలకు పైగా ఖాతాకు తిరిగి జమ అవుతాయని నమ్మించగా ఆమేరకు జమ చేశాడు. అనంతరం అటు నుంచి స్పందన లేకపోవటంతో మోసపోయినట్లు బాధితుడు గ్రహించాడు.

### లింకు పంపి.. రూ.1.44 లక్షలు కాజేత

బోథ్ మండలం పార్టీ(కే) గ్రామానికి చెందిన వ్యక్తి ఫోన్ వచ్చిన లింకు అతను ఓపెన్ చేయగా విద్యుత్తు తదితర బిల్లులు నేరుగా ఇంటి నుంచే చెల్లించటానికి ఒక యాప్ డౌన్లోడ్ చేయాలన్న సమాచారం ఉంది. ఆ సమాచారం మేరకు యాప్ ను డౌన్లోడ్ చేసి సైబర్ నేరగాడు చెప్పినట్లు సమాచారాన్ని ఫోన్ లో అప్ లోడ్ చేశాడు. సైబర్ నేరగాడు విడతల వారీగా ఆ వ్యక్తి ఖాతా నుంచి రూ.1.44 లక్షలు కాజేశాడు. తన ఖాతా నుంచి డబ్బులు డ్రా అయినట్లు వచ్చిన సందేశాలతో తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోలీసు స్టేషన్ కు పరుగు తీశాడు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.



# అద్దె భవనాలతో అవస్థలు






- ఇరుకు గదుల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలు
- ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, బాలింతలు, గర్భిణులు
- సొంత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి

**నేరడిగొండ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని చాలా గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లోనే నడిపిస్తున్నారు. అద్దె భవనాల్లో కూడా సరైన వసతులు చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారు.

**అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే.**

బోథ్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నేరడిగొండ,మండలంలో గల గ్రామాల్లో మొత్తం 51 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి.వాటిలో 2634 మంది చిన్నారులు,గర్భిణులు, 350 మంది, బాలింతలు 300 మంది నిత్యం పౌష్టికాహారం పొందుతున్నారు. మొత్తం 51 అంగన్వాడీ కేంద్రాలకు గాను కేవలం 16 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగిలిన 26 అంగన్వాడీ కేంద్రాలను



మూతపడిన ప్రభుత్వ పాఠశాలల్లో, కొనసాగిస్తున్నారు. 9 అంగన్వాడీ కేంద్రాలను అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు.ప్రభుత్వం కూడా వాటికి అద్దె రూపంలో పట్టణ కేంద్రాల్లో నెలకు రూ. 1000, గ్రామాల్లో రూ.750 మాత్రమే చెల్లిస్తుండటంతో సరైన వసతులు ఉన్న భవనాలు అద్దెకు దొరకడంలేదు. ఇరుకుగా ఉండి, మరుగుదొడ్లు లేని భవనాలను మాత్రమే ఇస్తున్నారు.

**అద్దె, ఇతర భవనాల్లో సమస్యలు ఇవీ..**

అద్దె భవనాలతో పాటు,మూసివేసిన స్కూళ్లలో కొన్నింటికి విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో చిన్నారులు ఆరు బయటే మల మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. ఇరుకు గదులు ఉండటంతో ఒకే గదిలో 20 నుంచి 30 మంది చిన్నారులని కూర్చోబెట్టాల్సి వస్తుంది. పౌష్టిక ఆహారం తీసుకునేందుకు గర్భిణులు, బాలింతలు వస్తే కనీసం కూర్చునేందుకు స్థలం కూడా కరువైంది.సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



**సొంత భవనాలు నిర్మించాలి.. మహేందర్ జాదవ్,లైవ్ జిల్లా అధ్యక్షుడు నేరడిగొండ.**

అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అవసర మైన ఎలాంటి సౌకర్యాలు లేవు. దీంతో ఆ కేంద్రాలకు వచ్చే వారంతా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ప్రతి అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలి.

## అయోధ్యలో శ్రీరాముడు కొలువు తీరుతున్న వేళ పట్టణంలో ప్రత్యేక పూజలు



**మంచిర్యాల టౌన్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మంచిర్యాల పట్టణంలో నీ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతదేశంలోని హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడు కొలువు తీరుతున్న వేళ మంచిర్యాల పట్టణం మొత్తం శ్రీరామ నామ స్వరంతో మారు మోగింది. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు అన్ని కాషాయ జెండాలతో ముస్తాబయ్యాయి.అయోధ్యలో శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా విద్యాసంస్థలన్నీ సెలవు ప్రకటించడంతో దేవాలయాలన్నీ భక్తుల భజనలతో, భక్తిపాటలతో మారుమోగాయి. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణం లోని గరిమీళ్ళ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

## శ్రీ రత్నసాన్వి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అట్టహాసంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

**గుడిహత్నూర్,జనవరి 22 మేజర్ సూర్య న్యూస్**

అయోధ్య రామ జన్మ భూమిలో జరుగుతున్న బాల రామ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని గుడిహత్నూర్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో శ్రీ రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలోలి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో దాదాపు 5 జట్టులు పాల్గొనగా మొదటి విజేతగా లింగాపూర్ గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ.జట్టు రెండవ విజేతగా జై భవాని జట్టు గెలుపొందాయి.గెలుపొందిన జట్టులకు ప్రథమ బహుమతిగా రూ3151 రెండవ బహుమతిగా 2151 లను శ్రీ రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఉపారపు సత్యరాజ్‌లి ఈరోజు గ్రామ హనుమాన్ మందిరంలో గ్రామ పెద్దల సమక్షంలో అంజజేశారు.అలాగే గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని యువత క్రీడా రంగాల్లో రాణించాలని క్రీడలతో శారీరక దారుడ్యాంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ రంగ్ దేవకతే,విష్ణు కాంత్,కేశవ్,మాధవ్ గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.



## మాల సంక్షేమ సంఘం నూతన కమిటీ సన్మానించిన జడ్పీటీసి


**తలమడుగు,నవరి 22 మేజర్ సూర్య న్యూస్**

తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో ఇటీవల మాల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక కావడంతో ఎన్నికైన సభ్యులు సోమవారం రోజు మండల జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ యువకులకు చోటు కల్పించడం అభినందనీయమని అన్నారు. కష్టపడి పని చేసి కుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.తన వంతు సాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం నూతన అధ్యక్షుడు ఉడుగు అఖిలేష్, ప్రధాన



కార్యదర్శి సుధాకర్,ఉపాధ్యక్షుడు మహేందర్,కోశాధికారి నక్క వేణు,కార్యదర్శులు రాకేష్,కిరణ్ సంఘ నాయకులు బిట్ల చైతన్య, లస్మన్న,చిన్న గంగన్న,రావుల గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా రామ నామ స్మరణే



**ఖానాపూర్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టనంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం అయోధ్యలో శ్రీ రామలయంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట లో బాగంగా మస్కపూర్‌లోని రామాలయం, ఖానాపూర్‌లోని శ్రీ రామ్ నగర్లోని రామాలయం తో పాటు మండలంలోని ఆయా రామాలయాలలో మరియు ఆంజనేయ స్వామి దేవాలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయమే ఆలయాలకు చేరుకుని పూజలు చేశారు.పూజల అనంతరం ఆయా దేవలయల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులు వారి ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి దిపావలి పండగను వలె జరుపుకున్నారు . అనంతరం భక్తులు దేవాలయాల వద్ద ఏర్పాటు చేసిన స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రమేష్ రాథోడ్, బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజక వర్గ ఇంఛార్జి భూక్యా జాన్సన్ నాయక్‌తో పాటు పలువురు నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# రామ మందిర కర సేవకులకు సన్మానం



**ముధోల్, జనవరి22,సూర్య మేజర్ న్యూస్**

గత కొన్ని సంవత్సరాల క్రితం రామ మందిరం నిర్మాణం కోసం ముధోల్ మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి ప్రకాష్, భూమన్న, సంజు అయోధ్యకు కరసేవకులుగా వెళ్లారు. అయోధ్యలో శ్రీ రాములోరి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని ముధోల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానించారు.

# బెల్లంపల్లి కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

**బెల్లంపల్లి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**



అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ట సోమవారం అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రామ మందిర్ ప్రారంభోత్సవ సందర్భంగా ఏ ఎమ్ సి కోదండ రామాలయంలో, శ్రీరామ జన్మ తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై, ముఖ్య దంపతులచే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన పట్టు వస్త్రాలను ,తలంబ్రాలను, గుడి ఆవరణలోకి తీసుకువచ్చిన, టి.పి.సి.సి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్, నాతరి స్వామి దంపతులు , శ్రీరామ జన్మ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు, ఏ ఎమ్ సి కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరాముని ఆశీర్వాదాలు ఉండాలని, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ నాయకత్వంలో బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి దశగా ముందుకు పోవాలని భగవంతుని కోరుతూ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుడికి వచ్చిన ప్రజలందరికీ అయోధ్య రామ మందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా లైవ్ చూపించడానికి స్క్రీన్ ఏర్పాటుచేసి చూపించడం జరిగింది, ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీ రామ జన్మ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులకు అదేవిధంగా వారికి సహాయ సహకారాలు అందించిన వారి అందరికీ కూడా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# సోనాల రామాలయంలో ఎంపీ సోయం ప్రత్యేక పూజలు



**బోథ్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

అయోధ్య శ్రీ రామ జన్మభూమి మందిరంలో శ్రీ రాముని ప్రాణప్రతిష్ట శుభసందర్భంగా సోమవారం మండలంలోని సోనాల గ్రామ రామాలయ మందిరంలో ఘనంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, పాల్గొని,ప్రత్యేక పూజలు చేశారు. సోనాలలో జరిగే సాంస్కృతిక, భజన కార్యాక్రమాలు అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటి అధ్యక్షులు, దక్షిణమధ్య రైల్వే బోర్డు సభ్యులు జి.వి.రమణ ,రాజు యాదవ్ బీజేపీ బోథ్ మండల అధ్యక్షుడు సుబాష్ ,సొనల గ్రామ పెద్దలు రామ్ రెడ్డి, సొనాల గ్రామ రామాలయ కమిటి సభ్యులు,గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా శ్రీ బాల రాముని ప్రాణప్రతిష్టాపన వేడుకలు



**నేరడిగొండ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్**


అయోధ్యలో భవ్యమైన శ్రీ రామ మందిరంలో సోమవారం శ్రీ బాల రాముని ప్రాణప్రతిష్టాపన సందర్భంగా నేరడిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో హిందువులు దీపావళిల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అన్నదానాలు చేపట్టారు. రాత్రి దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. నేరడిగొండ,వడూర్,కుమారి,తదితర గ్రామాల్లో గల హనుమాన్ ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నేరడిగొండ మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ ఆలయం వద్ద శ్రీ రాముల వారి పంచలోహ విగ్రహాలకు అభిషేకం నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయోధ్య నుండి వచ్చిన శ్రీ రామరథాన్ని గ్రామంలోని ప్రధాన విధుల గుండా ఊరేగించారు. రాత్రి మహిళలు, యువతులు 1100 దీపాలతో జై శ్రీరామ్ అని వచ్చేల దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, హిందూ సంస్థల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం, 23 జనవరి 2024

## తలమడుగు నుంచి అయోధ్యకు వినిపించేలా జైశ్రీరామ్ నాదాలు



**తలమడుగు,జనవరి22, సూర్య మేజర్ న్యూస్**

అంగరంగ వైభవంగా రాములోరి అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్టాపన. తలమడుగు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర గ్రామస్తులు సోమవారం అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి రాములోరికి మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని సుంకిడి, దేవాపూర్, బరంపూర్, కజ్జర్ల, కుచులాపూర్, లింగి, ఖోడద్ ఆయా గ్రామాలలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా తెల్లవారుజామునే మహిళలు ఇంట్లో దీపాలు వెలిగించడంతో ఉదయం నుంచి పండగ వాతావరణం మండలంలో ప్రతి గ్రామంలో నెలకొంది. భక్తులు ఎవరి ఇంట్లో వాళ్ళు పూజలు చేస్తూ దగ్గర ఉన్న గుళ్ళల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామచంద్ర మూర్తి కృపాకటాక్షాలు మాపై ఉండాలని భక్తులు కోరుకున్నారు.ఈరోజు భక్తులు ఎలాంటి పనులు పెట్టుకోకుండా చిన్న పెద్ద ముసలి ముతక అందరూ హిందువుల ఎన్నో రోజుల కల సహకారం కావడంపై ఒకేసారి దీపావళి సంక్రాంతి దసరా ఏలాగైతే చేసుకుంటారో శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట రోజు కూడా అలాంటి వాతావరణం గ్రామాలలో సంతరించుకుంది. గ్రామాలలో శ్రీరాముడి ఫ్లెక్సీలను గ్రామ పురవీధులలో శోభాయాత్రను నిర్వహించి రాముడి పాటలతో నేల నుంచి నింగి గెలిచేలా భక్తుల ఇంటి నుంచి అయోధ్య రాముడికి చేరేలా జైశ్రీరామ్ అనే నినాదాలు చేశారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు

**ముధోల్, జనవరి22 ,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండలం ప్రాథమిక సహకార సంఘం బిద్రెల్లి ఆధ్వర్యంలో మండలంలోని ముధోల్, కారేగాం, గోదాంలో యూరియా, అదేవిధంగా, బాసర, అష్ట, బోరేగావ్,చింతకుంట లో డిఎపి గ్రోమోర్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని సోమవారం పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీఏపీ రూ. 1350, యూరియ రూ. 267, పోటాష్ రూ. 1700, 20-20 రూ.1140 ధర ఉన్నట్లు తెలిపారు. కావాల్సిన వారు ఆధార్ కార్డు జిరాక్స్‌తో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## కుబీర్ చిన్న హనుమాన్ ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం

**కుబీర్,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని చిన్న హనుమాన్ మందిరంలో ప్రతి నిత్యం పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పుప్పాల పీరాజి గురు స్వామి ఆధ్వర్యంలో సోమవారం అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా భక్తులు,పిల్లలతో కలిసి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మేన్ సాప పండరి,ఆర్.సాయినాథ్ ,బి.రమేష్,కె.లక్ష్మన్,దనగరి విజయ్,బి.రమేష్,ఎస్. గణేష్ ,రాజు,మహిళ భక్తులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**సిరికొండ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్:**

దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కోరారు.సోమవారం మండలంలోని వాయిపేట్,గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో అనేక సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. నవభారత్ నిర్మాణంలో అమృత కాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔనత్యంపై ప్రధాని సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేశారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై అధికారులు తమ తమ శాఖల ద్వారా అమలు అవుతున్న, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.బీమా ఆరోగ్య కార్యక్రమాలపై సంబంధిత అధికారులు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు మోడీ సందేశాన్ని వీడియో రూపంలో ప్రజలకు వినిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ మహమ్మారి నియంత్రణపై కళాజాత ప్రదర్శన




**ఇచ్చోడ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్**

ఎయిడ్స్ మహమ్మారి నియంత్రణ పై ఓ.ఆర్.డబ్లు లుకుంబాయి కళజత బృంద నాయకులు కాత్లే శ్రీధర్ అధ్వర్యంలో సోమవారం ఇచ్చోడ మండలకేంద్రంలో కళాకారుల కళాజత ప్రదర్శన నిర్వహించారు.కాగా కళాకారులు తమ ఆట పాటలతో.. ఈ రోజుల్లో యువత చెడు అలవాట్లకు గురి అవుతున్నరని స్టయిల్ పేరుతో కటింగ్ షాపుకు వెళ్లిన వ్యాధి ఉన్న వ్యక్తికి ఒక బ్లేడు తో కటింగ్ చేసి అదే బ్లేడు తో మనకు కటింగ్ చేయడం వల్ల మనకు కూడా అలాంటి వ్యాధులు వస్తాయని,సూచించారు చెడు అలవాటు పడితే,తమ జీవితాలు సైతం నాశనం అవుతాయని సూచించారు.ఎయిడ్స్ ఉన్న మనుషులు కూడ తగు జాగ్రత్తలో ఉండటం వల్ల మనకు కూడా ఎటువంటి హానీ కలగదని చెప్పారు.వ్యాధి పట్ల అనుమానం ఉన్న వ్యక్తులు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో రిమ్స్ ఆస్పత్రికి వెళ్లి చికిత్సలు,చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సకల కళాజాత సంక్షేమ సంఘం అధ్యక్షులు చాహకటి తాను బాయి, కార్యదర్శి ఆనంద్, దత్తు, కళాకారులు అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**మంచిర్యాల టౌన్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:** అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జెడ్పి హైస్కూల్లో స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు, డిసిసి ప్రెసిడెంట్ కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈనెల 20 నుండి నిర్వహిస్తున్న శ్రీ రామాయణ మహాయాగంలో భాగంగా నేడు సీతారాముల కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవానికి పట్టణం నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని

# సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలి



**ఆదిలాబాద్ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలని కోరుతూ,తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,కు వినతి పత్రాన్ని అందజేశారు. సమాచార హక్కు వికాస సమితి, ఆదిలాబాద్ జిల్లా నుంచి నూతనంగా ఎల్లుల సంతోష్ కుమార్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా. నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అదిలాబాద్ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని నమర్తవంతంగా అమలు జరిగే విధంగా. నా వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామ పంచాయతీ నుంచి మొదలుకొని. జిల్లా ఉన్నత కార్యాలయాలవరకు సమాచార హక్కు చట్టం -2005. బోర్డులు ప్రతి కార్యాలయంలో ప్రజలకు. అందుబాటుల, ఉండే విధంగా పెట్టాలని సెక్షన్4(1)బి ప్రకారం సమాచారం కోరే ప్రతి పౌరునికి సమాచార ప్రతులను,తెలుగు భాషలో అందుబాటులో ఉంచాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.సెక్షన్4,26 ప్రకారము ప్రతి ఆరు నెలలకు ఒకసారి. ప్రభుత్వపరంగా పౌరులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. సెక్షన్4(1)బి ప్రకారము 17 అంశాలను తెలియజేసే బుక్లెట్ మాన్యువల్ కాపీలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. సమాచార హక్కు చట్టాన్ని అదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వపరంగా సమర్థవంతంగా అమలు జరిగేటట్టు కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు, అదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి. కర్నేవారు శేఖర్, ముఖ్యఅతిథిగా పాల్గొన్న. నిర్మల్ జిల్లా సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు కూన గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట సంబరాలు

**గుడిహత్నూర్,జనవరి 22 మేజర్ సూర్య న్యూస్**

శ్రీరామ జన్మభూమి అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పురస్కరించుకొని మండలంలోని గ్రామాలన్నీ శ్రీరామ నామంతో మార్మోగాయి. సోమవారం బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలం లోని ఉమ్రి (బి) ప్రాంతంలోని పురాతన రామాలయం తో పాటు గుడిహత్నూర్ లోని శివాలయం,మన్నూరులోని, రామాలయం,తోషంలోని హనుమాన్ ఆలయంతో పాటు శాంతాపూర్,కొల్హారి,తోషం తాండ,లింగాపూర్,మాన్కాపూర్,ముత్నూర్,మచ్చాపూర్ గ్రామాలలోని ఆలయాలను తెల్లవారుజామునే సుందరంగా అలంకరించి రామాయణ పారాయణాన్ని చదివి వినిపించారు.అన్ని గ్రామాలలో భజన కీర్తనల మధ్య మహిళలు కళశాలను నెత్తిన పెట్టుకొని భక్తిశ్రద్ధలతో గ్రామాల్లో శోభాయాత్రను నిర్వహించారు.అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు వీక్షించేలా ఆలయాల వద్ద ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రాణ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యుడు పతంగి బ్రహ్మానంద్, ఆలయ కమిటీ సభ్యులు వామన్ గిత్తే,మాధవ్ కేంద్రే, సంజీవ్ ముండే,బాలాజీ మహారాజ్,చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు సందీప్ కేంద్రే,విశ్వహిందూ పరిషత్,హిందూ వాహిని,బజరంగ్ దళ్ తోషం హనుమాన్ మందిర్ కమిటీ చైర్మన్ కిషన్ రావు కోశాధికారి పస్తాపూరే మనోజ్ గుడిహత్నూర్, ఖండం ప్రముఖ్,పస్తాపూరే బాలజీకమిటీ సభ్యులు శశికాంత్ సంజీవరెడ్డి, బాలాజీ, బ్రహ్మాజీ, సచిన్, సుభాష్ ముండె రవీందర్,కార్యకర్తలు పాల్గొన్నారు.



### పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**భైంసా,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట,రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో సోమవారం భైంసా పట్టణంలోని ఆయా ఆలయాల్లో కొనసాగుతున్న ఉత్సవాలను పోలీస్ స్టేషన్ సిసి కేమెరా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఆలయాల వద్ద ఉన్న పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు.ఈ సంధర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ ప్రజలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియమాలను పాటించాలని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని అన్నారు. అంతేకాకుండా భైంసా పట్టణంలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఎస్పీ పర్యటించి పరిశీలించారు.అనంతరం సంబంధిత పోలీస్ అధికారులకు పలు విషయాలలో జాగ్రత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సుభాష్ క్రాంతిలాల్ పాటిల్,ఏఆర్ అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రాజారెడ్డి,ఎస్సైలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్



**ఖానాపూర్, జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

గత కొన్ని రోజుల క్రితం ఖానాపూర్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ లో గల భీమన్న టెంపుల్ వద్ద ఉన్న బోరు కాలిపోవడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ నాయిని స్రవంతి సంతోష్ దృష్టికి కాలనీవాసులు తెలుపారు . నీటి సమస్యను గుర్తించిన కౌన్సిలర్ సోమవారం రోజున నూతన మోటర్ బిగించి ,త్రాగునీటి సమస్యను పరిష్కరించరు. అదేవిధంగా మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలనీవాసులు నీటిని పొదుపుగా వాడుకుంటూ, నీటి సమస్యలు రాకుండా వినియోగించుకోవాలని వివరించడం జరిగింది. ఇందులో కౌన్సిలర్ నాయిని స్రవంతి సంతోష్, స్థానికులు పాల్గొన్నారు.

## తోషం తండాలో రాముడి పల్లకి శోభాయాత్ర

**గుడిహత్నూర్: జనవరి 22 మేజర్ సూర్య న్యూస్**

మండలంలోని తోషం తాండ గ్రామస్తులు తోషం హనుమాన్ ఆలయం నుండి రాముడి అక్షింతలు తీసుకువెళ్లారు తోషం నుండి తాండ వరకుశోభయాత్రగా వెళ్లారు రాముడి సీత లక్ష్మణుడు, హనుమంతుడువేషధారణలో పిల్లలకు వేయించి రాముడి పల్లకి డీజే చెప్పుడులతో నెత్తి పైన 200 మంది మహిళలు కలశం పట్టుకొని గ్రామంలో వీధి గుండా శోభాయాత్ర నిర్వహించారు నాయక్ జాదవ్ రోహిదాస్ నాయక్ మాట్లాడుతూ 500 ఎళ్ల నిరీక్షణ రావలసిన రోజు రానే వచ్చింది అయోధ్య సర్వ ఏర్పాట్లతో సర్వంగం సుందరంగా ప్రజల చిరకాల కోరిక నేడు నిజమైంది ఎక్కడ చూసినా రామనామమే ఎవరి నోట విన్న రామనామమే చాలా ఆనందంగా ఉంది ఈరోజు అయోధ్యలో బాల రాముడి ప్రాణ పరిశిష్ట, జరుగుతుందనిఅన్నారు



ఈ కార్యక్రమంలో బిక్కుకార్ జారి,దత్త మహారాజ్ జగోవర్ధన్ సెట్,జాదవ్ జెవంతరావు రావ్, రాజు, శ్రీకాంత్, గోవింద్, హనుమంతుశివాజీ, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సంస్కార్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



**భైంసా,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

అయోధ్యలో శ్రీ రామమందిర విగ్రహా ప్రాణప్రతిష్ట సందర్భంగా భైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకోన్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ మాట్లాడుతు మన సనాతన ధర్మాన్ని ప్రతి హిందు బంధువులు పాటించాలని, చిన్నతనం నుండే పిల్లలకు మన సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత,ఆకాష్,సాయికృష్ణ,రుచిత,తల్లిదండ్రులు,ప్రజలు పాల్గోన్నారు.

## ఘనంగా సీతా రాముల కళ్యాణం





**నార్నూర్ జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల కేంద్రంలో సీతారాముల కల్యాణం సోమవారం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ప్రధాన రహదారి గుండా రాములు వారి పల్లకిలో భారీ శోభా యాత్ర చేపట్టారు. కార్యక్రమంలో డిఎస్పీ పాల్గొని పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గజానంద్ నాయక్, ప్యాక్స్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, ఉత్తం రాథోడ్, లొఖండే దేవ్ రావ్, గోవింద్, ధర్మేందర్, శీను, కాంతా రావ్, మహేందర్ దుర్గగే, వసంత్ ఆడే, సంజీవ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కడెం మండల కేంద్రంలో యువకుల భారీ బైక్ ర్యాలీ



**కడెం,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పెద్దూర్ కడెం గ్రామాల యువకులు అయోధ్య రామ మందిర బాల రాముని ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .అనంతరం శ్రీ సీతారామాలయంలో స్వామి అమ్మవారిని దర్శించుకుని, అక్కడినుండి పాండాపూర్ గ్రామ శివారులోని హనుమాన్ ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ, 500 సంవత్సరాల హిందువుల కల నేటితో నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు తరాలకు హిందువుల యొక్క సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలకు నేర్పించాలని కోరారు.

## పునరావాస గృహాలను పరిశీలించిన అధికారులు

**కడెం,జనవరి 22,,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలంలోని కొత్త మద్దిపడగ పరిసర ప్రాంతంలో రీ లోకేషన్‌గా నిర్మిస్తున్నటువంటి రాంపూర్,మైసన్నపేట వాసులకు ఇచ్చేటటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వివిధ రకాల డిపార్ట్మెంట్‌ల అధికారులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించినారు. నూతనంగా నిర్మించిన బెడ్ రూమ్ లను పరిశీలిస్తు, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇందులో ఎఫ్డిపిటి చీఫ్ కన్జర్వేటివ్ శాంతరాం , ఎఫ్డీఓ ఖానాపూర్ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రెవెన్యూ పంచాయతీ రాజ్, కరెంట్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణహిత స్టేడియాన్ని( సింగరేణి స్టేడియం ) సందర్శించిన ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి



**శ్రీరాంపూర్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి సోమవారం నస్పూర్ నందు గోదావరి కాలనీలో గల ప్రాణహిత స్టేడియాన్ని ( సింగరేణి స్టేడియం ) సందర్శించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ జనవరి 26న 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మొట్టమొదటి సారిగా ప్రాణహిత స్టేడియం, గోదావరి కాలనీ, నస్పూర్ నందు నిర్వహించబోతున్నామని, అందుకు వేడుకలకు సంబంధించిన, ముందస్తు పనులన్నీ వీలైనంత తొందరగా చేయాలని దీనికి కావలసిన ఏర్పాట్లు ఆయా విభాగాల అధిపతులు చేసుకోవాలని సూచించారు. అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని వారందరికీ కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని అలాగే శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయబడిన వారికి సన్మానం, మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ,పుర ప్రజలు అందరూ పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జియం కె రఘు కుమార్ , డీజీఎం పర్సనల్ పి అరవింద రావు , డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్ , సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, సీనియర్ పిఓ కాంతారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మంధిర్ పాఠశాలలో ఘనంగా సంస్కృతిక కార్యక్రమం



**బజార్ హత్నూర్ జనవరి 22,సూర్య మేజర్ న్యూస్,**

అయోధ్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం మండలంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో, సంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామలక్ష్మణ్ సీత దేవిల వేషధారణలతో విద్యార్థులు, వీధి వీధినా తిరుగుతూ నాట్య ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఓర్సి వెంకటరమణ మాట్లాడుతూ గత 500 ఏళ్ల నాటి మన కల ఈనాటికి తీరిందన్నారు. సంతోషంతో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మన దేశ రాష్ట్ర మన జిల్లా మన ప్రాంత ప్రజలు తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఉపాధ్యాయ, విద్యార్థుల, బృందం పాల్గొన్నారు.


## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర

**నిర్మల్ జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీ అయోధ్య బాలరాముని రుద్ర ప్రాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీ అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణ పురవీధుల గుండా శ్రీరాముని చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. శ్రీ రాముని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు ఇందులో అయ్యప్ప సేవాసమితి సభ్యులు తదితరులున్నారు.

# శిథిలావస్థకు చేరుకుని ప్రమాదభరితంగా నీటిట్యాంక్ అనర్థం జరగకముందే స్పందించండి



**మందమర్రి టౌన్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిన సింగరేణి నీటిట్యాంక్‌ను తొలగించాలని మందమర్రి పట్టణంలోని 3వ వార్డు వెంకటేశ్వర ఆలయం ఏరియా వాసులు కోరుతున్నారు. ఈ మేరకు ఆదివారం సోమవారం చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం సింగరేణి యాజమాన్యం పట్టణంలో నీటి ఎద్దడి తీర్చేందుకు ఏరియాలో నీటిట్యాంక్ నిర్మించిందని, గత కొన్ని సంవత్సరాలుగా అట్టి వాటర్ ట్యాంకును సింగరేణి యాజమాన్యం వినియోగించుకోకపోవడంతో వాటర్ ట్యాంక్ పగుళ్లు వచ్చి, శిథిలావస్థకు చేరుకొని, ప్రమాదకరంగా మారిందని తెలిపారు. దీంతో పాటు నిర్మించి, శిథిలావస్థకు చేరిన అన్ని వాటర్ ట్యాంకులను సింగరేణి యాజమాన్యం తొలగించగా, నేటికీ ఈ వాటర్ ట్యాంక్‌ను



తొలగించలేదన్నారు. వాటర్ ట్యాంక్ పిల్లర్లు, భీములు పగుళ్లు తేలి, పెచ్చులు ఊడి పడుతున్నాయని, గతంలో వాటర్ ట్యాంక్ పెచ్చులు మీద పడి, కాలనీవాసులు గాయాల పాలైన సంఘటనలు సైతం ఉన్నాయని, ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంక్ తొలగించేందుకు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. నీటి ట్యాంక్ చుట్టుపక్కల కొంతమంది బీదవారు ఇల్లు నిర్మించుకొని చాలా సంవత్సరాలుగా జీవిస్తున్నారని, వారిలో ఎటువంటి ఆధారం లేని వారు సైతం కలరని, వాటర్ ట్యాంక్ తొలగిస్తే, వారి నివాసాలు దెబ్బతినే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వాటర్ ట్యాంక్ కూలిపోతే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలుగుతుందన్నారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఇట్టి సమస్యను తీసుకువెళ్లి, ఎటువంటి అనర్థం జరగకముందే, వాటర్ ట్యాంక్ తొలగించే క్రమంలో సమీప కుటుంబాలకు ఏమైనా జరిగి నష్టపోయే బీద కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా అట్టి వాటర్ ట్యాంక్ ను సందర్శించడం జరిగిందని, ఇట్టి విషయాన్ని సింగరేణి డైరెక్టర్ దృష్టికి సైతం తీసుకు వెళ్లినట్లు వివేక్ తెలిపారు. వీలైన త్వరగా వాటర్ ట్యాంక్ తొలగించేందుకు చర్యలు చేపడతామని తెలుపుతూ వెంటనే వాటర్ ట్యాంక్ తొలగింపునకు కావాల్సిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక సింగరేణి మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్ కు, ఇతర ప్రభుత్వ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, రిపోర్టర్లు మహ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# అయోధ్యలోని రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా 13వ వార్డులో పూజలు నిర్వహించిన బండి ప్రభాకర్

**బెల్లంపల్లి టౌన్ ,జనవరి 22 సూర్య మేజర్ న్యూస్**

అయోధ్యలోని రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా 13వ వార్డు కెమికల్ ఏరియాలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు తీసుకుని వచ్చిన భక్తులకు కండువలు బహుకరించిన టిపిసిసి ఓ బి సి రాష్ట్ర వైస్ చైర్మ బండి ప్రభాకర్ యాదవ్ .ఈ కార్యక్రమంలో రత్నాకర్ రైస్ మిల్ ప్రెసిడెంట్,మాచర్ల గట్టయ్య నాగనవేని నరేష్,ఆసం అఖిల్ యూత్ కాంగ్రెస్ టౌన్ జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**రామకృష్ణాపూర్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్: అయోధ్యలోని శ్రీరామ మందిరంలో సోమవారం నిర్వహించిన బాల రాముని ప్రాణ ప్రతిష్ఠాపనలో భాగంగా శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులచే నిర్వహించిన సాహత్య నృత్యాలు ప్రత్యేకంగా అలరించాయి. అయోధ్య రామ మందిరంలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాన్ని బిగ్ స్క్రీన్ పై లైవ్ టెలికాస్ట్ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని, అయోధ్యలో జరుగుతున్న బాల రాముని ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బిగ్ స్క్రీన్ పై భక్తులు వీక్షించారు. శ్రీ సీతారామమూర్తులను భక్తులు



దర్శించుకొని ప్రత్యేక పూజలను అందుకున్నారు. కళ్యాణం జరుగుతున్న సమయంలో "జైశ్రీరామ్ జై జై శ్రీరామ్" అంటూ భక్తుల నినాదాలు హోరెత్తించాయి. భక్తుల సందడితో ఆలయ ప్రాంగణమలో పండుగ వాతావరణం నెలకొంది. దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంకాలం వేళ ఆలయ ప్రాంగణంలో అందమైన ముగ్గులు వేసి వాటిపై దీపాలంకరణ చేశారు. మహిళలచే ప్రత్యేక కోలాటాల కార్యక్రమాన్ని నిర్వహించారు. బూర్ల పవన్ ఆధ్వర్యంలో భక్తి భజన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో ఆలయ ప్రాంగణంలో శ్రీరామ నామస్మరంతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్, అర్చకులు రామకృష్ణ, స్థానిక కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు కంబగోని సుదర్శన్ గౌడ్, ఆలయ ప్రచార కార్యదర్శి దండు సదానందం, కమిటీ సభ్యులు చిలుముల కొమరయ్య, జాడి సతీష్, కంది మహేందర్ బాబు, హరి ప్రసాద్, గౌతమ్, ప్రసాద్, వెంకటేష్, నర్సింగ్ గౌడ్, సాయి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసిపి సదయ్య

**బెల్లంపల్లి టౌన్ ,జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

13వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవాసమితి ఆధ్వర్యంలో అంబులెన్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసీపీ సదయ్య మరియు టిపిసిసి , ఓబిసి, రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ పాల్గొని అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవాసమితి అధ్యక్షులు ఉమామహేశ్వర్ రెడ్డికి, కొండయ్యకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసి వారికి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం సేవా సమితి సభ్యులు కూడా బండి ప్రభాకర్ యాదవ్ ని శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బెల్లంపల్లి రూరల్ సీఐ, టౌన్ ఎస్ఐ.గోపి కిషన్ సింగ్స్ లీం కాంగ్రెస్ పార్టీ నాయకులుగట్టయ్య నరేష్ఆసం అఖిల్ యూత్ కాంగ్రెస్ టౌన్ జనరల్ సెక్రెటరీశ్రీనాథ్సు రేష్,రవి,షకీల్.ముజీ .ఇమ్రాన్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మెకానిక్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మొదటి పేజీ తరువాయి...

కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన మామిడి హన్మండ్లు, పులి లింగయ్య, బోయిని సంతోష్, బోయిని నరేష్, బోయిని దేవమ్మ, మంద నర్సయ్య కళ్యాణిఖని ఓపెన్కాస్టు ప్రాజెక్టు క్రింద నష్టపోతున్న ఇండ్లకు ఆర్ & ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని కోరుతూ వేర్వేరుగా దరఖాస్తులు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్యనగర్కు చెందిన క్యాతం లక్ష్మి తన భర్త పేరిట దొరగారిపల్లె గ్రామ శివారులోని 2 సర్వే నంబర్లలో భూమి ఉందని, ఇట్టి భూమి విరాసత్ కొరకు ధరణి పోర్టల్లో దరఖాస్తు చేయడం జరిగిందని, ఇందులో ఒక సర్వే నంబర్ భూమి మిస్సింగ్ జాబితాలో నమోదు చేశారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దాది భాగ్యలక్ష్మి తన భర్త చనిపోయినందున ఇద్దరు కుమారుల పోషణ భారంగా ఉందని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన గొర్ల శంకరయ్య తనకు తాతల నుండి వంశపరంగా వస్తున్న భూమి ఊత్కూరు శివారులో ఉందని, ఇట్టి భూమి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం కోనూరు గ్రామానికి చెందిన చుంచు రాజవ్వ తమకు సంబంధించిన భూమి విరాసత్ కొరకు ధరణి పోర్టల్లో దరఖాస్తు చేసుకున్నారని, ఆమోదించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జైపూర్ మండలం రామారావుపేట గ్రామానికి చెందిన అగ్గు లక్ష్మి, అగ్గు మౌనిక తమకు తుర్కపల్లి గ్రామ శివారులో గల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేయించుకున్నారని, సదరు రిజిస్ట్రేషను రద్దు చేసి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం దుగ్నెపల్లి గ్రామానికి చెందిన దుర్గం శ్యామ్చంద్ తనకు దేవులగూడ గ్రామ శివారులో గల భూమికి సంబంధించి ధరణిలో వివరాలు నమోదు చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన గొల్ల మల్లేశం ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు ముంపులో కోల్పోయిన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మందమర్రి పట్టణానికి చెందిన నల్ల సాయికిరణ్ తాను డిగ్రీ పూర్తి చేశానని, నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల మున్సిపాలిటీలోని రెడ్డికాలనీకి చెందిన శివరాత్రి పుష్ప తాను కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, తన భర్త చనిపోయి ఇద్దరు పిల్లల పోషణ భారంగా మారిందని, తనకు అంత్యోదయ రేషన్కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లాకలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శం

## -ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**భైంసా,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

అయోధ్య రామ మందిరంలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం భైంసా పట్టణంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు యుగపురుషుడు అని కొనియాడారు.అంతేగాకుండా ప్రతి ఒక్కరు శ్రీరాముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సత్యమార్గంలో నడవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు,బిజేపి నాయకులు, హిందూ సంఘాల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్.డి.ఓ.లు వి.రాములు, హరికృష్ణతో కలిసి జిల్లా శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా జరిగేలా ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు. వేడుకలలో ప్రభుత్వ శాఖల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన విజయాలతో ప్రజలకు తెలిసే విధంగా స్టాళ్ళను ఏర్పాటు చేయాలని తెలిపారు. వేడుకలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మౌళిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి అత్యున్నత సేవలు అందిస్తున్న వారితో పాటు వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల పురోగతిని తెలియజేస్తూ ప్రగతి నివేదిక సిద్ధం చేయాలని, శాఖల



వారిగా శకటాల ప్రదర్శన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. దేశభక్తిని తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల సమన్వయంతో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వేడుకలలో భాగంగా పరేడ్ గ్రౌండ్ సిద్దం చేయాలని, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రొటోకాల్ ప్రకారం కుర్చీలు, టెంట్లు, షామియానాలు, మైక్, స్పీకర్లు ఏర్పాటు చేయాలని, మంచిర్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, జిల్లా విద్య, ఇంటర్మీడియట్ విద్య, గిరిజన సంక్షేమశాఖల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రసంగ ప్రతి సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంయుక్తంగా ప్రశంసా పత్రాలు అందించేందుకు ఉత్తమ సేవలు అందించిన వారి జాబితాను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంక్షేమం, అటవీ, వ్యవసాయం / ఉద్యానవనం, పశు సంవర్ధక / మత్స్య, ఐ.సి.డి.ఎస్., గ్రామీణాభివృద్ధి, విద్య, ఆబ్కారీ, క్రీడా యువజన సర్వీసుల శాఖలు, బ్యాంకుల సంబంధించి ప్రగతి, అభివృద్ధి అంశాలతో కూడిన స్టాళ్ళు ఏర్పాటు చేయాలని తెలిపారు. అటవీ, వ్యవసాయం / ఉద్యానవనం / పట్టు పరిశ్రమ / మత్స్య, మిషన్ భగీరథ / గ్రామీణ నీటి పారుదల, వైద్య-ఆరోగ్య / సంక్షేమం, ఆబ్కారీ, భారీ, మధ్య, చిన్న తరహా నీటి పారుదల, పురపాలక సంఘాలు / మెప్మా, విద్య శాఖలతో పాటు ఇతర శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధిని ప్రదర్శించే విధంగా శఖటాలు రూపొందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**నిర్మల్ జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్ వార్షిక పరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్లో ఆయన సోమవారం ఇంటర్ పరీక్షలపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రాక్టికల్ పరీక్షలు వచ్చేనెల ఫిబ్రవరి 1 వ తేది నుంచి 15వ తేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్ ఉంటాయన్నారు. ఉదయం 9 నుండి



12 గంటల వరకు, మధ్యాహ్నం 2నుండి 5 గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు.

# మన ఇసుక వాహనం ద్వారా వినియోగదారుడి ఇంటి వద్దకు ఇసుక సరఫరా



**మంచిర్యాల,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్ :**

మన ఇసుక వాహనం ద్వారా వినియోగదారుల ఇంటి వద్దకు ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామంలోని గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, మైనింగ్ సహాయ సంచాలకులు బాలునాయక్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మన ఇసుక వాహనం ద్వారా వినియోగదారులు నేరుగా ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం ఇసుకకొనుగోలు చేయవచ్చని, దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా నాణ్యమైన ఇసుకను పొందవచ్చని తెలిపారు. ఆన్లైన్ ద్వారాఇసుక కొనుగోలు చేసిన వారికి ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని, 10 కిలోమీటర్ల వరకు 1 వేయి 454 రూపాయలు, 15 కిలోమీటర్ల వరకు 1 వేయి 829 రూపాయలు, 20 కిలోమీటర్ల వరకు 2 వేల 204 రూపాయలు, 25 కిలోమీటర్ల వరకు 2 వేల 579 రూపాయలుగా ధరలు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అవసరం ఉన్న వినియోగదారులుఆన్లైన్లో https://tsmiv.cgg.gov.in వెబ్సైట్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని ఇసుక పొందవచ్చని, ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామ నామంతో మారు మ్రోగిన గ్రామాలు

**కడెం,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని రామాలయంలో రామనామంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో సోమవారం ఉదయం నుండి నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని రామాలయంలో సీతారాముల విగ్రహాలను వేద పండితులు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించి సీతారామచంద్ర వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు . ఆదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు రాథోడ్ రమేష్ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ మహోత్సవంతో కడెం పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లోప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

## వార్డుల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలి. ఎంపిపి

**బోథ్ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్**



బోథ్ పట్టణ వార్డుల అభివృద్ధికి ప్రణాళికలను, తయారు చేయాలని ఎంపిపి తుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వార్డుల అభివృద్ధికి సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ,మాట్లాడుతు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్డుల, అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సుశీల్ రెడ్డి,ఎంపీటీసీలు,అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఆధ్యాత్మిక శోభ

**బెజ్జూర్,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గల ఆలయాల్లో సోమవారం శ్రీరామ జయరామ



జయజయరామ అనే నినాదం మారు మోగింది.అయోధ్య రాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆయా గ్రామాల్లో గల హనుమాన్ ఆలయాల్లో భక్తులు హనుమాన్ చాలీసా పఠనం,శ్రీరామ జయ రామ జయ జయ రామ మంత్రాన్ని పాటించారు.ఆలయాలను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలు వారి ఇళ్ళ ముందర రంగవల్లులు వేసి,సాయంత్రం దీపాలను వెలిగించారు.దీంతో గ్రామాలు ఆధ్యాత్మిక శోభను,దీపావళి పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.కుష్ణపల్లి,ఎల్కపల్లి,బెజ్జూర్ వదల ఆలయాల్లో అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యక్ష ప్రసారాన్ని ఆయా ఆలయ కమిటీల అధ్వర్యంలో భక్తులు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.మండల కేంద్రంలోని రంగనాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రొజెక్టర్ ద్వారా భక్తులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని చికెన్ సెంటర్లు,వైన్ షాపు మూసి ఉంచారు.ఈ కార్యక్రమంలో రంగనాయక ఆలయ కమిటీ అధ్యక్షులు తంగెడపల్లి మహేష్,ఉపాధ్యక్షులు కనుకుట్ల శ్రీనివాస్,సుర్ల ఇస్తారి,ప్రధాన కార్యదర్శి కొంద్ర నరేందర్ గౌడ్,కోశాధికారి దేవనపల్లి నరేందర్,కార్యదర్శి రాచకొండ నాగేష్,సభ్యులు సామల తిరుపతి ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## దేగాం గ్రామంలో అయోధ్య రామయ్య విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



**భైంసా,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని దేగాం గ్రామంలో సోమవారం అయోధ్యలో జరిగిన బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు.అనంతరం యువకులు శ్రీరాముని పాటలపై నృత్యాలు చేస్తూ వైభవంగా శోభయాత్రను కొనసాగించారు.అనంతరం గ్రామస్తుల సౌకర్యార్థం ఆలయంలో ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేసి అయోధ్యలో జరిగిన బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, హిందు వాహిని సభ్యులు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అసామాన్య ప్రతిభ ఈ బాలుడి సొంతం

**భైంసా,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు జిలకరి రాజేశ్వర్-జిలకరి రజితల పెద్ద కుమారుడైన జిలకరి హిమాన్ష(5)చదువులోను,విషయ పరిజ్ఞానం లోనూ అసామాన్య ప్రతిభను కనబరుస్తూ అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నాడు.వివరాల్లోకి వెళితే...జిలకరి హిమాన్ష భైంసా పట్టణంలోని గుజిరిగల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడు.కేవలం 37 సెకండ్ల కాలవ్యవధిలో భారతదేశ రాష్ట్రాల రాజధానులు వాటి పేర్లను అనర్గలంగా చెప్పి అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాడు.అంతేకాకుండా ఆంగ్ల అక్షరాలతో ఎ ఫర్- అర్జున,బి ఫర్-బలరామ,సి ఫర్- చాణక్య అంటూ పురాణ పురుషుల పేర్లను ఆంగ్ల అక్షరాలకు జోడిస్తూ వారిపై తనకున్న భక్తిని చాటుతున్నాడు.ఈ సందర్భంగా బాలుడిని అతని తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు,భైంసా పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

# ముధోల్ లో వెల్లివేరిసిన ఆధ్యాత్మికత

## -దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
## -ఘనంగా శ్రీ రాములోరి శోభాయాత్ర
## -బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

**ముధోల్, జనవరి22,సూర్య మేజర్ న్యూస్**

అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా శోభాయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామనామ కీర్తనలతో వీధుల గుండా తిరుగుతూ తమ భక్తిని చాటుకున్నారు. పలుచోట్ల రామనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ముధోల్ మండల కేంద్రంలో భారీ విగ్రహంతో ప్రధాన వీధుల గుండా శ్రీరాముని శోభయాత్రను నిర్వహించారు. భజన, హనుమాన్ చాలీసా పారాయణ, శ్రీరామ నామస్మరణతో సాంప్రదాయబద్ధంగా శ్రీరాముని పల్లకి సేవ ఊరేగింపు శోభాయాత్రను నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ముధోల్ లోని రామ్ మందిర్ తో పాటు పలు ఆలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఉదయం నుండి రామ భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. రామ్ మందిర్ లో శ్రీరాముని దర్శించుకున్నారు. శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు, ఆడపడుచులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హారతులతో శోభయాత్రలో పాల్గొన్నారు. శిశు మందిర్ విద్యార్థులు సీతారాముల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రామ మందిర నిర్మాణం కోసం పోరాడిన ముధోల్ కు చెందిన కరసేవకులు ఒరగంటి ప్రకాష్, భూమన్న, సిందే సంజు, బెంద్రె శంకర్ ను గ్రామస్తులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సిఐ వినోద్ కుమార్ రెడ్డి, ఎస్సైలు సాయికిరణ్, సాయికుమార్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ వినోద్ కుమార్ రెడ్డి బందోబస్తును పర్యవేక్షించారు. ఈ మహోత్తరా కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రామ భక్తులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రాముని శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కాగజ్ నగర్,జనవరి22,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఈరోజు మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నగర సంకీర్తనలో సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 550 సంవత్సరాల హిందువుల చిరకాల స్వప్నం ఈరోజు నెరవేరనుందని తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన ఈ క్షణం ఈరోజు వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.



## మిల్లర్ లో చేయి ఇరుక్కుని తీవ్ర గాయం

**ముధోల్, జనవరి22 ,సూర్య మేజర్ న్యూస్**

ఓ యువకుడి చేయి మిల్లర్ లో ఇరుక్కుని నుజ్జునుజ్జు అయిన ఘటన ముధోల్ లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర ధర్మబాద్ తాలూకాలోని రత్నాలి గ్రామానికి చెందిన లక్ష్మణ్ (30) అనే యువకుడు బిల్డింగ్ స్లాబ్ వేయడానికి పని నిమిత్తం ముధోల్ కు వచ్చాడు. పని పూర్తి చేసుకుని మిల్లర్ ను కడిగే సమయంలో మిల్లర్ గేర్ లో చేయి ఇరుక్కుని నుజ్జునుజ్జు అయ్యింది. స్థానికులు108అంబులెన్స్ కు సమాచారం అందించడంతో సిబ్బంది ఈఎంటి పండరీ, పైలెట్చంద్రశేఖర్ బాధితుడిని నిజామాబాద్జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.



## భైంసాలో ఉచితంగా స్టడీ సెంటర్ ను ఏర్పాటుచేసిన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**భైంసా,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భైంసా పట్టణంలోని నిర్మల్ చౌరస్తాలో నిరుద్యోగుల కొరకు ఉచితంగా ఎస్ఎస్ స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగుల కష్టాలను చూసి చలించిపోయి వారి కోసమే స్టడీ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా నియోజకవర్గ నిరుద్యోగులు స్టడీ సెంటర్ ను ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఈ నెల 24న టిజిపిఏ జిల్లా కమిటి ఎన్నిక

**మందమర్రి టౌన్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

ఈ నెల 24 న తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కమిటీనీ ఎన్నుకోనున్నట్లు టి.జి.పి.ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంచిర్యాల, కొమురంభీం, అసిఫాబాద్ జిల్లాల ఇంచార్జ్ ఉప్పులేటి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో బుధవారం ఉదయం పది గంటలకు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ సమావేశంలో జిల్లా కమిటిని ఎన్నుకుంటామని, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు టిజిపిఏ లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ ఎన్నిక పరిశీలకులుగా టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు లు హాజరవుతారని తెలిపారు.

## ఘనంగా శ్రీరామ శోభ యాత్ర

**కౌటాల జనవరి 22 సూర్య మేజర్ న్యూస్**

అయోధ్యలో శ్రీ రామ చంద్రమూర్తి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా సోమవారం కౌటాల మండల కేంద్రము లోని కోదండ రామాలయంలో ఉదయం నుండే శ్రీరామ భక్తులు మహిళలు మంగళ హారతితో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అయోధ్యాలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని స్క్రీన్ పై లైవ్ లో భక్తులు వీక్షించారు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు భక్తమహాశయులు అధిక సంఖ్యలో శివాలయం నుండి సాయి బాబా ఆలయం వరకు మంగళ హారతులతో డిజే సప్పుల్లతో జై శ్రీ రామ్ నినాదాలతో శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు అయోక్క రామయ్య కృపకు పాత్రులయ్యారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల అందజేత

**పెంబి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండల కేంద్రంలో దివంగత క్రీడాకారుడు పెండల సురేష్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీలు గత పది రోజుల నుండి కొనసాగగా, ఈ పోటీలు సోమవారం తో ముగిసాయి. విజేతగా దాస్తురాబాద్, రన్నరుగా పెంబి జట్లు గెలుపొందాయి. గెలిచినా జట్లకు మొదటి బహుమతి 20వేలు, రెండవ బహుమతి 10వెల రూపాయలను నిర్వాహకులు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. పెంబి ఎస్ బిఐ తరుపున కూడా గెలిచిన జట్లకు ప్రత్యేక జ్ఞాపిక ను అందజేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ పూర్ణ చందర్ గౌడ్, ఉప సర్పంచ్ స్వప్నిల్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, ఎస్ బిఐ సిబ్బంది అంబేద్కర్ , ప్రవీణ్ గౌడ్,అబ్దుల్ మతీన్, పెండల సరేష్, ఇస్మాయిల్, సంతోష్, అశోక్, చిట్టీ, శారు, మహేందర్, గణేష్, సురేష్, తదితరులు ఉన్నారు.

## జాతీయ సదస్సులో ముజ్జి సర్పంచ్

**నిర్మల్ జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

ఆరోగ్య గ్రామంపై తిరుపతిలోని మహిళా విశ్వవిద్యాలయం ఆవరణలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో మండలంలోని ముజ్జి సర్పంచి పోలాస రాజమణి మల్లేష్ పాల్గొన్నారు. స్వచ్ఛ గ్రామంగా రాష్ట్ర స్థాయిలో ఎంపికై ఇటీవలే ఆమె అవార్డు అందుకున్నారు. ఈనెల 18 నుండి 20 వరకు నిర్వహించిన సదస్సులో జిల్లా నుంచి పాల్గొన్న రాజమణి తమ గ్రామాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దడానికి చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు.

## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మత్తులు

**నిర్మల్ జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద గుంతలను సోమవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రధాన రహదారి అయిన నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద గుంతలు ఏర్పడ్డాయని కొద్దిరోజులుగా వాహనదారులకు ఇబ్బంది కలుగుతుండడంతో ట్రాఫిక్ పోలీసులు సిఐ పురుషోత్తంకు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ విఆర్ ఇన్ఫ్రా ప్రా మేనేజ్మెంట్ చించోలి వారికి తెలియజేయగా వారి సహకారంతో రోడ్లకు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు.

